హోలీ.. రంగుల కేళి

జిల్లాలో హోలీ సంబురాలు అంబరాన్నంటాయి. యువతీ యువకులు..చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా రంగులు చల్లుకుంటూ పండుగ జరుపుకున్నారు. చిన్నారుల కేరింతలతో వీధులన్నీ సందడిగా మారాయి. డప్పు చప్పుళ్ల మధ్య యువకులు నృత్యాలు చేస్తూ హంగామా చేశారు. పలుచోట్ల పూజలు చేసి కామదహనం కార్యక్రమం నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్


నిజాంసాగర్‌లో హోలీ సంబరాల్లో యువకులు


బొమ్మన్‌దేవ్ పల్లిలో..


బిచ్కుందలో హోలీ ఆడుతున్న మహిళలు


మద్నూర్‌లో కామదహనం


బాన్సువాడలో హోలీ సంబురాల్లో మహిళలు


నస్రుల్లాబాద్‌లో.. చిన్నారులు


దోమకొండలో..


మద్నూర్‌లో..


ఎల్లారెడ్డిలో వెలసిన రంగుల దుకాణాలు


భిక్కనూరులో హోలీ సంబురాల్లో మహిళలు


కలెక్టరేట్ ప్రాంగణంలో..


కామారెడ్డిఅర్బన్: రాంమందిర్ జైహన్మాన్ యోగా అసోసియేషన్ సభ్యులు


రాజంపేటలో..


యాడారం గ్రామంలో..


రామేశ్వర్‌పల్లిలో..


అక్కంపల్లిలో..


మాచారెడ్డి మండలం చుక్కాపూర్‌లో..


తాడ్వాయి మండల కేంద్రంలో..


అశోక్‌నగర్‌లో చిన్నారుల హోలీ సంబరాలు


ఎల్లారెడ్డిలో..


గాంధారిలో..


కల్వరాల్‌లో..


దేవునిపల్లిలో..


నెమ్లిలో..


ఎల్లారెడ్డిలో హోలీ వేడుకల్లో పోలీసులు


లింగంపేటలో..


జిల్లా కేంద్రంలో బ్రాహ్మణగల్లీలో ..

క్లుప్తంగా

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ


చెక్కులు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని కోమట్‌పల్లి, మోతె, బాణాపూర్, బాయంపల్లి, భవానిపేట, ముంబోజీపేట గ్రామాలకు చెందిన దరఖాస్తుదారులకు శుక్రవారం కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసినట్లు మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన 23 మందికి చెక్కులను దరఖాస్తుదారుల ఇంటింటికి వెళ్లి అందజేసినట్లు తెలిపారు. నాయకులు నగేష్, రాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వైన్స్ దుకాణాల మూసివేత

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డిలో హోలీ పండుగ సందర్భంగా శుక్రవారం సాయంత్రం 6 గంటల వరకు వైన్స్ దుకాణాలను మూసి ఉంచినట్లు ఎక్సైజ్ సీఐ షాకీర్ అహ్మద్ తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం 6 గంటల వరకు వైన్స్ దుకాణాలను మూసి ఉంచాలని వైన్స్ దుకాణాదారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం


సాయం అందజేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

భిక్కనూరు: పెద్దమల్లారెడ్డిలో ఇటీవల మృతి చెందిన కొలుపుల రాజశేఖర్ కుటుంబం నిరుపేద కావడంతో.. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన యువకులు విద్యా దాత ఎస్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ సుభాష్‌రెడ్డికి సమాచారం అందించారు. దీంతో ఆయన వెంటనే స్పందించి తమ సంస్థ తరఫున రూ.10 వేలను ఆ కుటుంబానికి శుక్రవారం పంపించారు. ఈమేరకు గ్రామానికి చెందిన యువకులు సహాయాన్ని రాజశేఖర్ కుటుంబీకులకు అందజేశారు. కార్యక్రమంలో విండో చైర్మన్ రాజాగౌడ్, ఎస్‌ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు సతీష్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, మెజీషియన్ సంతోష్ పాల్గొన్నారు.

జోరుగా బంగ్ విక్రయాలు

బిచ్కుంద(జుక్కల్): హోలీ పండుగ సంబరాల్లో శుక్రవారం యువకులు మద్యం మత్తులో మునిపోయారు. మండల కేంద్రంలో గంజాయితో తయారు చేసిన బజ్జీలు, బంగ్ విక్రయాలు జోరుగా జరిగాయి. పాలలో ఎండు గంజాయి, గసగసాలు వేసి మరిగించిన పాలను భంగ్ పేరుతో కొన్ని హోటళ్లలో.. కొందరు ఇంటి వద్ద తయారు చేసి విక్రయించారు. ఒక టీ గ్లాసు భంగ్‌ను రూ.40 నుంచి 50కి విక్రయించారు. అలాగే శనగ పిండిలో ఎండు, పచ్చి గంజాయి వేసి బజ్జీలు తయారుచేసి ఒక ప్లేటు బజ్జీలు రూ.50కి విక్రయించారు. మత్తు ఎక్కువ సేపు ఉండాలని యువకులు భంగ్ తాగడానికి, గంజాయి బజ్జీలు తినడానికి ఎక్కువ ఆసక్తిచూపారు. భంగ్ మత్తు సుమారు 12 గంటల పాటు ఉండడంతో మద్యంతో పాటు భంగ్‌ను కూడా సేవించారు. అధిక మోతాదులో తాగడంతో కొందరు నవ్వుతూ కనిపించగా.. మరికొందరు ఏడుస్తూ విచిత్రంగా ప్రవర్తించారు. ప్రతి ఏటా హోలీ పండగ రోజున బిచ్కుందలో భంగ్, గంజాయి బజ్జీలు ప్రత్యేకంగా తయారు చేసి విక్రయిస్తారు. నియంత్రించాల్సిన ఎక్సైజ్ అధికారులు, పోలీసులు అంతగా దృష్టి పెట్టకపోవడంతో భంగ్, గంజాయి బజ్జీ విక్రయాలు జోరుగా జరిగాయి.

ఇబ్రహీంపేటలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్


విందుకు హాజరైన ఏనుగు రవీందర్‌రెడ్డి

బాన్సువాడ రూరల్: మండలంలోని ఇబ్రహీంపేట్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి హాజరయ్యారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్ష చేపట్టిన వారికి పండ్లు పంపిణీ చేశారు. నేతలు వెంకట్‌రెడ్డి, పాత బాలకృష్ణ, గణేశ్, దేవేందర్‌రెడ్డి, షేక్ అక్బర్, ఇక్బాల్, అహ్మద్, షబ్బీర్, నయీం, బారి తదితరులు పాల్గొన్నారు.

'కొత్త రంగులు నింపాలి'


మనవళ్లతో పోచారం శ్రీనివాస్‌రెడ్డి

బాన్సువాడ : హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త రంగులు నింపాలని వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో మనవళ్లతో కలిసి హోలీ సంబరాలు జరుపుకున్నారు. నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

వివాహాల నమోదుపై అవగాహన కరువు

- జీపీలలో ఉచితంగా చేస్తున్నా ఆసక్తి చూపని ప్రజలు
- రిజిస్ట్రేషన్‌తో బాల్య వివాహాలు ముందుగా గుర్తించేందుకు అవకాశం

బిచ్కుంద(జుక్కల్): వివాహాల రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసుకోవాలి.. గ్రామాల్లో ప్రజలకు విస్తృత ప్రచారం చేయాలని ప్రభుత్వం మొరపెట్టుకున్నా ఫలితం దక్కడం లేదు. వివాహాల నమోదు మండలంలో అంతంత మాత్రంగానే సాగుతోంది. ప్రభుత్వం గ్రామ పంచాయతీలలో, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో వివాహాల రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. జీపీలలో ఉచితంగా చేసుకోవచ్చు.. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఖర్చు అవుతుంది. గ్రామాల్లో ప్రజలకు అధికారులు సరైన అవగాహన కల్పించకపోవడంతో నమోదు చేసుకోవడం లేదు. మండలంలోని 27 గ్రామ పంచాయతీలు, ఒక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఉంది. గ్రామ పంచాయతీలలో 2024లో 152 వివాహాలు రిజిస్ట్రేషన్ చేశారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో బిచ్కుంద, మద్నూర్, జుక్కల్, పెద్దకొడప్‌గల్ మండలాలున్నాయి. అన్ని మండలాలు కలిపి 2024లో కేవలం 90 వివాహాలు రిజిస్ట్రేషన్ జరిగాయి. ప్రతి ఏడాది వేల సంఖ్యలో వివాహాలు జరుగుతుంటే వందలలో నమోదు కావడం గమనర్హం.

నెరవేరని ప్రభుత్వ లక్ష్యం..

బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రభుత్వం చట్టాలు తీసుకువచ్చినా ఫలితం లేకుండా పోతోంది. చట్టప్రకారం అమ్మాయికి 18, అబ్బాయికి 21 ఏళ్ల వయస్సు నిండిన తర్వాతే వివాహాలు చేయాల్సి ఉంటుంది. వివాహాన్ని చట్టబద్ధంగా చేసుకుంటే ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా లబ్ధి పొందవచ్చని అధికారులు సూచిస్తున్నారు. 2002లో వివాహాల రిజిస్ట్రేషన్ బాధ్యత జీపీ కార్యదర్శులకు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జిల్లా, మండల స్థాయి అధికారులు వివాహాల రిజిస్ట్రేషన్‌పై, వీటితో కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించకపోవడంతో ప్రజలు అంతగా ఆసక్తిచూపడం లేదు. ఇకనైనా అధికారులు ప్రత్యేక చొరవ చూపి పెళ్లి సీజన్ ప్రారంభానికి ముందే వివాహాల రిజిస్ట్రేషన్‌పై అవగాహన కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

అవగాహన కల్పిస్తాం

గ్రామాలలో ప్రజలకు వివాహాల రిజిస్ట్రేషన్‌పై అవగాహన కల్పిస్తాం. వీటితో చేకూరే ప్రయోజనంపై ప్రజలకు వివరించాలని కార్యదర్శులకు సూచించాం. ప్రత్యేక చొరవ తీసుకొని అవగాహన కల్పిస్తాం.

– కృష్ణ, ఎంపీవో, బిచ్కుంద

మౌలిక వసతుల జాడేదీ?

- అభివృద్ధికి నోచుకోని విలీన కాలనీలు
- సీసీ రోడ్లు, డ్రైయినేజీలు, వీధి దీపాలు లేక అవస్థలు


బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని వాసవి కాలనీలో రోడ్డు దుస్థితి

బాన్సువాడ : బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో కొన్ని కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు లేకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. మున్సిపాలిటీ అయ్యాక పన్నులు పెరిగాయే తప్ప సౌకర్యాలు సమకూరడం లేదని, సమస్యలను అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని ఆయా కాలనీవాసులు అంటున్నారు. విలీన కాలనీల ప్రజలు మున్సిపాలిటీలోని అందరి మాదిరిగానే ఏటా ఆస్తి పన్ను చెల్లిస్తున్నారు. ప్రతి ఏడాది పన్నులు చెల్లిస్తున్నా సౌకర్యాలు సమకూరడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సమస్యలు ఇవీ..

కొయ్యగుట్ట, వాసవీకాలనీ, ఇస్లాంపుర, బీసీ కాలనీ మున్సిపాలిటీలో విలీనం చేసి నాలుగేళ్లు గడిచినా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. కనీస సౌకర్యాలైన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు నీరు వీధుల్లో ప్రవహిస్తుండటంతో దోమలకు నిలయంగా మారుతున్నాయి. వీధి దీపాలు సరిగా లేకపోవడంతో రాత్రి సమయంలో మహిళలు బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. ఇక పారిశుద్ధ్య చర్యలు కూడా అంతంతమాత్రంగానే ఉంటున్నాయి.

నిధులు రాగానే పనులు చేయిస్తాం

ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే విలీన కాలనీలకు కేటాయించి అభివృద్ధి పనులు చేపడతాం. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిధులతో చిన్న, చిన్న సమస్యలు పరిష్కరిస్తున్నాం. సమస్యలు పరిష్కరించేందుకు నిధుల కోసం ఎదురు చూస్తున్నాం.

– శ్రీహరి రాజు, ఇన్‌చార్జి కమిషనర్, బాన్సువాడ

ఒరిగిన విద్యుత్ స్తంభం

- తప్పిన ప్రమాదం

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలకేంద్రం గోపాల్‌పేటలో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభం గురువారం రాత్రి ఒకవైపునకు ఒరిగింది. స్తంభం వైర్లు సమీపంలోని భవనానికి తాకుతున్నాయి. భవన యాజమాని విద్యుత్ వైర్లకు ప్లాస్టిక్ పైపులను ఏర్పాటు చేసుకోవడంతో ప్రమాదం తప్పింది. మండల కేంద్రంలోని సహకార బ్యాంకు వద్ద ఈ విద్యుత్ స్తంభం ఉంది. అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


గోపాల్‌పేటలో ఒకవైపు ఒరిగిన విద్యుత్‌స్తంభం


భవనానికి తాకుతున్న విద్యుత్ తీగలు

మట్టి స్నానాలతో సంపూర్ణ ఆరోగ్యం


మట్టి మిశ్రమం రాసుకున్న యోగా సభ్యులు

కామారెడ్డి రూరల్: వివిధ ఔషధ మూలికలు, పుట్ట మన్ను, ఆవుపేడ, మూత్రంతో పాటు 35 సుగంధ మిశ్రమాలతో తయారు చేసిన మట్టిని శరీరానికి పట్టించి ఎండలో అరగంట తర్వాత స్నానం చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం వస్తుందని యోగాచార్యులు గరపల్లి అంజయ్యగుప్తా అన్నారు. శుక్రవారం చిన్నమల్లారెడ్డి శివారులోని మోటుకూరి కృష్ణమూర్తి వ్యవసాయ క్షేత్రం వద్ద జైహన్‌మాన్ యోగా కేంద్రం ఆధ్వర్యంలో సభ్యులు మట్టిస్నానాలు, యోగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా సభ్యులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. యోగా అసోసియేషన్ ప్రతినిధులు యెల్లంకి సుదర్శన్, రామచంద్రం, కాముని సత్యనారాయణ, అమేటి జగదీశ్వర్, గోపాల్ లోయ, అర్వపల్లి రమేశ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

వైభవంగా సరస్వతి మాత పూజ


సరస్వతి మాతకు పూజలు చేస్తున్న భక్తులు

నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్‌నగర్ మండలంలోని సింగితం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా ప్రతిష్ఠించిన సరస్వతి మాత విగ్రహానికి శుక్రవారం వేదపండితుడు మురళీధర్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాఠశాలలో సరస్వతి మాత విగ్రహం ఏర్పాటు చేసి 41 రోజులు కావడంతో శాస్త్రోక్తకంగా పూజలు చేశారు. విగ్రహ దాత తాటిపల్లి సరస్వతి, అన్నప్రసాద దాత కోటి, అనిల్‌సేట్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణ వ్రతాలు

కామారెడ్డి రూరల్: కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామంలోని రమాసత్యనారాయణ స్వామి ఆలయంలో శుక్రవారం పౌర్ణమిని పురస్కరించుకుని సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శశికాంత్‌శర్మ, శ్రీనివాస్‌రావుల ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి కథను వినిపించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.


సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు

హనుమాన్ ఆలయం ముస్తాబు

నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్ నగర్ మండలంలోని షేర్‌ఖాన్‌పల్లిలో వీరాంజనేయస్వామి ఆలయ ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. శనివారం, ఆదివారాల్లో అంజనేయ స్వామి ఆలయం ఆవరణలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని గ్రామస్తులు తెలిపారు.

శబరిమాత ఆశ్రమంలో పల్లకీ సేవ


పల్లకీ సేవ నిర్వహిస్తున్న భక్తులు

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని శబరిమాత ఆశ్రమంలో శుక్రవారం పల్లకీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శబరిమాత దివ్యసమాధి, ప్రతిమ, చిత్రపటం, పాదుకలను రకరకాల పూలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు భారీగా వచ్చి ఈ పల్లకీ సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు.

సాయిబాబా ఆలయంలో అన్నదానం

కామారెడ్డిక్రైం: రాజంపేట మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో శుక్రవారం మ్యాకల రాణి, నర్సింలు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ప్రతి నెలలో పౌర్ణమి రోజున ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.